ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 20-8-2025 సంపుటి : 1 సంచిక :68 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-



## జగన్ సపోర్ట్ ఎవరికి..!

- ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు కోరిన బీజేపీ
- వైసీపీకి 11 మంది ఎంపీల బలం
- ఇటీవల రాహుల్ గాంధీపై జగన్ విమర్శలు
- గతంలోనూ పలు అంశాల్లో కమలం పార్టీకే మద్దతు

వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు ఎంపీల బలం ఉంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్.. వైసీపీ అధినేత జగన్ కు సోమవారం ఫోన్ చేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విషయాన్ని పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుం టామని జగన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో మాదిరిగానే కచ్చితంగా ఎన్డీయే అభ్యర్థికే వైసీపీ ఓటు వేస్తుందనే వాదన విన్పిస్తోంది.

## చనిపోయినా గుర్తుండాలి..

### అలా బతకడమే నిజమైన జీవితం

**పేదరిక నిర్మూలనకే పీ4 కార్యక్రమం**
**ఆర్థిక సంస్కరణలతో సంపద సృష్టి**
**సీఎం చంద్రబాబునాయుడు**
**మంగళగిరిలో పీ4 కార్యక్రమం ప్రారంభం**



'మనుషులై పుట్టిన తర్వాత చనిపోవడం ఎప్పుడోసారి ఖాయం. చనిపోయిన తర్వాత ప్రజలు గుర్తుపెట్టుకునేలా బతకాల్సిన అవసరం ఉంది. అదే నిజమైన జీవితం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు అన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని మంళగిరిలో ఇవాళ సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల చరిత్ర గుర్తు కుంటుంది మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. వీరిలో కొంతమందిని ఇవాళ సీఎంకు పరిచయం చేశారు.





## పవన్ కల్యాణ్ పై హైకోర్టులో పిటిషన్

**సీబీఐతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి పవన్ కల్యాణ్ పై మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.**

### సినిమా ప్రమోషన్ కోసం ప్రభుత్వ నిధులు వాడారు..

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా గత నెల విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా ప్రమోషన్స్ కోసం పవన్ కల్యాణ్ ప్రభుత్వ నిధులను వాడుకున్నారని విజయ్ కుమార్ పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ విషయంపై సీబీఐ విచారణ జరిపించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లు చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది.



## ఎన్డీయే తమిళ్.. ఇండియా తెలుగు!

### ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సౌత్ పాలిటిక్స్

- అధికారపక్షం తరపున తమిళ నేత రాధాకృష్ణన్
- విపక్షాల అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిది తెలంగాణే
- చంద్రబాబు, జగన్, కేసీఆర్ మద్దతు ఎటు?

## 'మణి'కిరీటి!

### మిస్ యూనివర్స్ ఇండియా-2025గా మణిక విశ్వకర్మ

విజేతగా నిలిచిన రాజస్థాన్ భామ
ఫస్ట్ రన్నరప్‌గా తాన్యా శర్మ
మూడోస్థానంలో అమిసి కౌశిక్



మిస్ యూనివర్స్ ఇండియా- 2025 కిరీటాన్ని మణిక విశ్వకర్మ కైవసం చేసుకున్నారు. జైపూర్ వేదికగా నిన్న జరిగిన పోటీల్లో ఆమె విజేతగా నిలిచారు. 2024 మిస్ యూనివర్స్ ఇండియా రియా ఎ సింఘా మణికకు కిరీటాన్ని అలంక రించారు. ఈ ఏడాది నవంబర్ లో థాయ్లాండ్లో జరిగే 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరపున మణిక ప్రాతినిధ్యం వహించను న్నారు. కాగా ఈ పోటీల్లో యూపీకి చెందిన తాన్యా శర్మ ఫస్ట్ రన్నరప్ గా, మోహక్ ధింగ్రా, సెకండ్ రన్నరప్ గా నిలిచారు. హర్యానా భామ అమిషి కౌశిక్ మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నారు.

### న్యూరో బాధితులకు అండగా..

రాజస్తాన్లో పుట్టిన మణిక ప్రస్తుతం ఢిల్లీలో ఉంటున్నారు. పొలిటికల్ సైన్స్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువు తున్నారు. ఆమె క్లాసికల్ డ్యాన్సర్, జాతీయస్థాయిలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు సాధించారు. చిత్రలే ఖనంలోనూ ఆమెకు ప్రావీణ్యం ఉంది. గతేడాది మిస్ యూనివర్స్ రాజస్థాన్ - 2024 టైటిల్ను కూడా కైవసం చేసుకున్నారు. మణిక న్యూరోనోవా అనే సంస్థను స్థాపించి న్యూరోలాజికల్ సమస్యలతో బాధ పడే వారికి సేవలు అందిస్తున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా కిరీ టాన్ని సొంతం చేసుకోవడంపై మణిక స్పందిస్తూ.. 'మనపై మనం నమ్మకంతో, ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. నా విజ యం వెనక ఎంతోమంది ఉన్నారు. నాకు సాయం చేస్తూ నన్ను ప్రోత్స హించిన అందరికీ పేరుపేరునా కృత జ్ఞతలు' అని తెలిపారు.

# చనిపోయినా గుర్తుండాలి..

'మనుషులై పుట్టిన తర్వాత చనిపోవడం ఎప్పుడోసారి ఖాయం. చనిపోయిన తర్వాత ప్రజలు గుర్తుపెట్టుకునేలా బతకాల్సిన అవసరం ఉంది. అదే నిజమైన జీవితం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు అన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని మంళగిరిలో ఇవాళ సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల చరిత్ర గుర్తు కుంటుంది మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. వీరిలో కొంతమందిని ఇవాళ సీఎంకు పరిచయం చేశారు.

### ప్రజల సమస్యలు తెలుసుకోండి

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసు కుని పరిష్కారానికి కృషి చేయాలని అధికా రులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. గతంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను సీఎం దత్తత మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశానన్నారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. పచ్చదనం, పరిశుభ్రత, నీరు మీరు వంటి కార్యక్ర మాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. పేదరిక నిర్మూలన అనేది తీసుకున్నారు. వారిని దత్తత తీసుకోవడానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుం బాలకు అందజేశారు. విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా ముఖాముఖి నిర్వ హించారు. బంగారు కుటుంబాలను సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగు వారు దత్తత తీసుకునేందుకు ముందుకొ చ్చారు. పీ4 ద్వారా హెచ్ సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో కృష్ణా జిల్లాకు చెందిన పావని కంటతడి పెట్టుకున్నారు. ఇప్పటిది కాదని, ఎన్టీఆర్ సిద్ధాంతమని చెప్పారు. అందుకే ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చామని తెలిపారు. ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం చాలా సులభ మైందని పేర్కొన్నారు. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి అన్నారు. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆమె గుర్తుం డిపోతారని సీఎం వివరించారు.

# ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం: మంత్రి వంగలపూడి అనిత




ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళు _న్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

# వివేకా కుమార్తె, అల్లుడిపై పెట్టిన కేసులను క్వాష్ చేసిన సుప్రీం కోర్టు

వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది.
వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది.
సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. "నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి" అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు.ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు



వినిపిస్తూ.."నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి" అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి..

## భద్రాచలం వద్ద 37.3 అడుగులకు చేరిన నీటి మట్టం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోనూ వరద తాకిడి పెరిగింది. రాజమహేంద్రవరం వద్ద నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి




నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా కఠిన చర్యలు తప్పవ్: పల్లా శ్రీనివాసరావు

గాడి తప్పిన ఎమ్మెల్యేల చర్యలను తెదేపా చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపాలో వర్గపోరు నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా.. ఇంకొకరైనా పార్టీ ఉపేక్షించదన్నారు. కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకడుగు వేయబోమని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. "ఎమ్మెల్యేల వ్యవహార శైలిని సీఎం చంద్రబాబు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించేవిధంగా ఉంటే ఎందుకు ఉపేక్షించాలి? కొన్ని సందర్భాల్లో ఫేక్ వీడియోలతో ఎమ్మెల్యేలపై కుట్ర జరుగుతోంది. ఇలాంటి వ్యవహారాల నేపథ్యంలో వారు కూడా అప్రమత్తంగా ఉండాలి" అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపా గ్రూపు రాజకీయాలపై అధిష్ఠానం దృష్టిసారించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైఖరిపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మధ్య కొనసాగుతున్న పంచాయితీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్దకు చేరింది. ఇరువర్గాల నుంచి వివరణ తీసుకుని అధిష్ఠానానికి నివేదిస్తామని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## ఫెడరల్ రాజ్యాంగ పీఠికకు మరో చేర్పు




భారత జాతీయ జాగృతిలో కీలక పాత్ర వహించిన వలసపాలన వ్యతిరేక ఆలోచనారంగంలో విశాల దృక్పథమూ, ముందుచూపుతో ప్రశస్త భావాలు ప్రభవించాయి. అయితే 1947లో భారత స్వాతంత్ర్య విజయం అనంతరం వలసపాలనానంతర రాజ్య వ్యవస్థ అత్యున్నత స్థాయిలో అధికార పోరాటం కారణంగా ఆ సమున్నత భావాలలో కొన్ని నిలదొక్కుకోలేకపోయాయి. అధికారంలో పాలుపంచుకోవడంలో ఫెడరల్ కేంద్రం, రాష్ట్రాల మధ్య అనివార్యమైన సర్దుబాట్లు అనేది ఆ భావాలలో ప్రముఖమైనది. మత ప్రాతిపదికన జరిగిన దేశ విభజన, దాని విషమ పర్యవసానాలు ప్రాంతీయమైన రాజకీయ గతిశీలతను కనిపించకుండా చేశాయి. ఆ రాజకీయ శక్తిశీలతే స్వతంత్ర భారతదేశాన్ని ఒక సమాఖ్య రాజ్యంగా రూపొందించే విషయమై వలసపాలన వ్యతిరేక జాతీయవాదులలో వినూత్న ఆలోచనలకు ప్రేరణనిచ్చింది. ప్రజాస్వామ్య సమాజం, సమాఖ్య వ్యవస్థ విషయమై స్వాతంత్ర్య సమర నాయకుల సృజనాత్మక భావాలు స్వతంత్ర భారతదేశ ప్రస్థానంలో సాకారమవలేదు. అవకపోగా అలక్ష్యానికి గురయ్యాయి. ఇపుడు ఆ సమున్నత దార్శనికతల సృజనాత్మక పునరుద్ధరణకు మనం పూనుకోవాల్సిన అవసరమున్నది. భారత రాజ్యాంగ పీఠిక నుంచి 'సెక్యులర్' (లౌకిక), 'సోషలిస్ట్' (సామ్యవాద) అనే పదాలను తొలగించివేసే విషయాన్ని పరిశీలించాలని ఇటీవల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెద్దలు సూచించారు. ఎమర్జెన్సీ చీకటి రోజులలో ప్రధాని ఇందిర ప్రభుత్వం రాజ్యాంగానికి 42వ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో ఆ రెండు పదాలు చేర్చింది. 'సెక్యులర్'ను తొలగించడం, హిందూ గణతంత్ర రాజ్య ఏర్పాటు ప్రతిపాదకులకు ఒక ప్రతీకాత్మక విజయమవుతుంది. 'సోషలిస్ట్'ను చరిత్ర చెత్తబుట్టపాలు చేయడం సామాజిక ఆర్థిక అసమానతలు అంతు పొంతు లేకుండా పెచ్చరిల్లిపోవడాన్ని నిస్సిగ్గుగా వేడుక చేసుకుంటున్న యుగానికి సముచితమైనది కావచ్చు.సెక్యులరిజం, సోషలిజం రెండిటినీ కేంద్రీకృత రాజ్య వ్యవస్థ అధికారానికి సైద్ధాంతిక ఆధారాలుగా ఇందిరాగాంధీ పరిగణించారు. ఆ దృక్పథంతోనే ఆమె ఆ రెండు భావనలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. అయితే ఈ రెండు సైద్ధాంతిక పునాదులు బీటలు వారడంతో మతపరమైన మెజారిటేరియన్‌వాదం ఆ రెండింటిని కేంద్రీకృత నిరంకుశాధికారాన్ని పెంపొందించుకుని, పటిష్ఠం చేసుకునేందుకు చక్కగా ఉపయోగించుకున్నది. రాజ్యాంగ పీఠికలోని ప్రతీకాత్మకతకు ప్రాముఖ్యత ఉన్నట్టయితే ఆ పీఠిక నుంచి రెండు పదాలను తొలగించడం కాకుండా మరొక పదాన్ని అదనంగా చేర్చడం విజ్ఞతాయుతంగా ఉంటుంది, సందేహం లేదు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో కేటీ షా అధికరణ 1కి ఒక సవరణ ప్రతిపాదించారు. 'ఇండియా షల్ బి ఏ సెక్యులర్, ఫెడరల్, సోషలిస్ట్ యూనియన్ స్టేట్స్'గా ప్రకటించాలని ఆ సవరణ పేర్కొన్నది. ఆ దశలో రాజ్యాంగ పీఠికపై ఇంకా చర్చ ప్రారంభం కాలేదు. మొదటి అధికరణను సవరించడం ద్వారా భావి భారత్ స్వరూపస్వభావాలకు ఒక స్పష్టత నివ్వాలని కేటీ షా భావించారు. 'అధికరణ 1లోని 'యూనియన్' అనే పదం ఏక కేంద్రక ప్రభుత్వం (యూనిటరీ గవర్నమెంట్ ) అని భావించడానికి దారితీయకూడదు. ఎవరూ అలా పొరపడకుండా ఉండాలంటే మొదటి అధికరణలోని మొదటి నిబంధనలోనే 'ఫెడరల్ యూనియన్' అని స్పష్టం చేయాలని నేను భావిస్తున్నానని' షా అన్నారు. కేటీ షా ప్రతిపాదనకు డాక్టర్ అంబేద్కర్ రెండు అభ్యంతరాలు తెలిపారు. 'రాజ్యాంగం అనేది రాజ్య వ్యవస్థలోని వివిధ విభాగాలను క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన ఒక వ్యవస్థ' అని ఆయన అన్నారు. 'ప్రభుత్వ విధానం ఏమిటి? సమాజాన్ని ఎలా వ్యవస్థీకరించాలి మొదలైన విషయాలను రాజ్యాంగం నిర్దేశించదు' అని అంబేద్కర్ అన్నారు. 'సోషలిస్ట్' అనే పదానికి సంబంధించినంతవరకు షా సవరణ అనవసరం' అనేది అంబేద్కర్ రెండో ఆక్షేపణ. అయితే 'సెక్యులర్', 'ఫెడరల్' అనే పదాల గురించి ఆయనేమీ చెప్పలేదు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు తమ సారంలోను, లక్ష్యంలోను సామ్యవాద స్ఫూర్తిలేనివి అయితే సామ్యవాదం మరింకేమవుతుందనేది నేను అర్థం చేసుకోలేకపోతున్నాను' అని అంబేద్కర్ అన్నారు. 'ఫెడరల్' అనే పదాన్ని చేర్చాలన్న కేటీ షా వివేకవంతమైన సూచనను రాజ్యాంగ సభ తిరస్కరించిందని మరి చెప్పనవసరం లేదు. దీనిపై మహబూబ్ అలీ బైగ్ అనే సభ్యుడు ప్రతిస్పందిస్తూ 'ముసాయిదా రాజ్యంగ నిర్మాతల మనసులో ఏక కేంద్రక ప్రభుత్వ భావన ఉండి ఉంటుందని, అయితే దాన్ని వారు సమాఖ్య అని చెప్పుతున్నారని' విస్మయం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం యూనిటరీ ప్రభుత్వంగా కాకుండా ఫెడరల్ ప్రభుత్వంగానే ఉండితీరాలి. భవిష్యత్తులో అధికార లాలసులు ఏక కేంద్రక ప్రభుత్వాన్ని ఫాసిస్ట్ లేదా సంపూర్ణ నియంతృత్వ ప్రభుత్వంగా మార్చివేసేందుకు అవకాశమున్నదని పేర్కొంటూ కనుక మనం ఇప్పుడే ఫెడరేషన్ అనే సరైన మాటను చేర్చితీరాలని ప్రతిపాదించారు. బైగ్ ప్రతిపాదించిన ఈ సవరణ కూడా తిరస్కృతమయింది.కేటీ షా చాలా పట్టుదల మనిషి. అధికరణ 1లోని మొదటి నిబంధనకు ఆయన మరో సవరణ ప్రతిపాదించారు. అన్ని రాష్ట్రాలు సమమైనవే అన్నది ఆ సవరణ సారాంశం. ఈ కొత్త సవరణను ప్రతిపాదిస్తూ తన తొలి సవరణ ప్రతిపాదనపై డాక్టర్ అంబేద్కర్ అభ్యంతరాలను త్రోసిపుచ్చారు. 'రాజ్యాంగం అనేది ప్రభుత్వంలోని వివిధ విభాగాలను క్రమబద్ధం చేసే వ్యవస్థ మాత్రమే' అన్న విషయాన్ని తాను వినడం ఇదే మొదటిసారి అని షా అన్నారు. 'ఇండియన్ యూనియన్ నిజమైన సమాఖ్య రాజ్యంగా ఉండి తీరాలంటే అందులో అంతర్భాగంగా ఉన్న అన్ని రాష్ట్రాలు ఎటువంటి మినహాయింపులు లేకుండా సమమైనవే అన్న విషయాన్ని రాజ్యాంగంలో చేర్చడం చాలా చాలా ముఖ్యమని కేటీ షా నొక్కి చెప్పారు. షా సవరణతో పాటు దాన్ని సమర్థిస్తూ హరివిష్ణు కామత్ ప్రతిపాదించిన సవరణను కూడా రాజ్యాంగ సభ తిరస్కరించింది. సుభాస్ చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా 1938లో ఏర్పాటు చేసిన జాతీయ ప్రణాళికా సంఘంలో చేరాలని రాధాకమల్ ముఖర్జీ, మేఘనాథ్ సాహాతో పాటు కేటీ షాను కూడా ఆహ్వానించారు. తమ తమ రంగాలలో మేరునగ శిఖరాలు అయిన ఈ ముగ్గురు విద్యావేత్తలు పరిపూర్ణ సమాఖ్యవాదులు. స్వాతంత్ర్య సమరంలో సుభాస్ బోస్, పండింట్ నెహ్రూ ఇరువురితోను షా సన్నిహితంగా కలిసి పనిచేశారు. 1952లో ప్రథమ సార్వత్రిక ఎన్నికలలో కేటీ షా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి చెప్పుకోదగిన ప్రముఖుడు కానప్పటికీ షా పరాజితుడు అయ్యారు.

# ఆర్జీయూకేటీలో ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభం

గాయత్రి వార్తలు

నిర్మల్ జిల్లా :- బాసర ఆర్జీయూకేటీ బాసర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ లో పియుసి 2 పూర్తి చేసుకొని ఇంజనీరింగ్ విభాగంలో చేరిన కొత్త విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐసిటీఈ నియమ నిబంధనల మేరకు ఈరోజు నుండి 23వ తేదీ వరకు జరుగును. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రత్యేక అతిథిగా ఓఎస్డి ప్రొఫెసర్ మురలీధర్షన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి ఆర్జీయూకేటీలో 25 పాఠ్యక్రమం అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కొత్త కరికులం విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపకల్పన చేయబడిందని, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచులకు సమాన ప్రాధాన్యత లభించేలా రూపొందించబడిందని పేర్కొన్నారు.మీకు కేటాయించబడిన బ్రాంచ్ ఏదైనా దానిని సానుకూలంగా స్వీకరించండి. ప్రతి బ్రాంచ్‌కి సమాన అవకాశాలు, భవిష్యత్తులో విస్తృత స్థాయి కెరీర్ అవకాశాలు ఉన్నాయి. ఒక బ్రాంచ్‌ను చిన్నది, పెద్దది అని చూడకుండా మీకు వచ్చిన అవకాశాన్ని



వినియోగించుకోండి. ప్రతి రంగంలో విజయం సాధించడానికి కావలసిన ప్రతిభ, కృషి, అంకితభావమే ముఖ్యమైనవి" అని చెప్పారు.అదేవిధంగా, విద్యార్థులు డిసిప్లిన్, టైమ్ మేనేజ్‌మెంట్, స్వీయ విశ్వాసం కలిగి ఉంటేనే తమ కలలను సాకారం చేసుకోవచ్చని, ఇక్కడి నాలుగు సంవత్సరాలు కేవలం సబ్జెక్టులు నేర్చుకోవడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, లీడర్‌షిప్ స్కిల్స్ పెంపొందించుకోవడానికి ఒక గొప్ప అవకాశం అని వివరించారు."ప్రతీ విద్యార్థి తనను తాను ఒక బ్రాండ్గా తీర్చిదిద్దుకోవాలి. మీరు కేవలం డిగ్రీ కోసం చదవకండి, నేర్చుకున్న జ్ఞానం ద్వారా దేశం అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రయత్నించండి. సృజనాత్మక ఆలోచనలు, ఇన్నోవేషన్లు, స్టార్టప్ ఆలోచనల ద్వారా మీరు ఉద్యోగాలు పొందటమే కాకుండా ఇతరులకు ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి. అదే ఆర్జీయూకేటీ ఉద్దేశ్యం" అని ప్రేరణనిచ్చారు."ఎల్లప్పుడూ నమ్మకంగా ముందుకు సాగండి. ఫెయిల్యూర్స్‌ను భయపడకండి. మీరు చేసే ప్రతి ప్రయత్నం ఒక కొత్త పాఠం నేర్పుతుంది. ఇక్కడి నుండి మీరు నేర్చుకునేది మీ జీవితాంతం మిమ్మల్ని ముందుకు నడిపించే శక్తి అవుతుంది" అని ఉత్సాహపరిచారు. ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీదర్శన్ మాట్లాడుతూ, "మనం కేవలం ఉద్యోగాలు పొందడమే కాకుండా, కొత్త ఉద్యోగాలను సృష్టించి దేశానికి సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలి" అని అన్నారు. ఆయన ఆహ్వానం విద్యార్థుల్లో సృజనాత్మకత, బాధ్యతా భావాన్ని పెంపొందించిందనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్ డా. మహేశ్ గారు, డా. వి. చంద్ర శేఖర్ రావు, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వెంకట్రామన్ మాట్లాడారు.

కార్యక్రమం సమన్వయకర్తలు శ్రీ సైదులు శ్రీమతి తేజస్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

45

# తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ మేర మల్లేశం వర్ధంతి..

గాయత్రి వార్తలు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ మేర మల్లేశం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మేర మల్లేశం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. స్వతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి మేర మల్లేశం అని ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. హుస్నాబాద్ ప్రాంతంలో మేర మల్లేశం పేరు తెలియని వారు ఉండరన్నారు. జమీందార్, పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన జీవిత చరిత్రపై ఒక పుస్తకం కూడా విడుదల చేయడం జరిగిందన్నారు.

# ఆర్మూర్ పట్టణంలోనే ఇంటిగ్రేడేట్ స్కూల్స్ శంకుస్థాపన చేయాలి యు ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, బి వి ఎమ్ డిమాండ్.

**- స్థానిక ఆర్మూర్ పట్టణంలోని సాయి వోకేషనల్ కళాశాలలో ప్రెస్మీట్లో మాట్లాడుతున్నవిద్యార్థి సంఘాల నాయకులు.**

గాయత్రి వార్తలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగింది .. అందులో బాగంగా నే నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ నియోజకవర్గంలో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం చేయగా .. ఈ పాఠశాల శంకుస్థాపనలో జాప్యం ఎందుకు జరుగుతుంది అని విద్యార్థి సంఘాలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిద్దాల నాగరాజు. పి డి ఎస్ యు



జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ బి వి ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు బట్టు శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఆర్మూర్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుకలాగ ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని వారు కోరుతూ ప్రభుత్వ డిగ్రీ , ఇంటర్మీడియట్ మరియు గురుకులాలు ఒకే దగ్గర ఉన్నాయి.. కావున ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఇక్కడే ఏర్పాటు చేస్తే ... ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని.. విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాల మరియు ఆర్మూర్ సిటీ వెసులుబాటుగా ఉంటుందన్నారు ఇలాంటి ఇంటిగ్రేడేట్ స్కూల్ లలో చదివే విద్యార్థులు ఎస్సీ.ఎస్టి.ఓబీసీ. విద్యార్థులు ఎక్కువమంది చదువుకుంటారు కాబట్టి ఆ విద్యార్థులకు ఎక్కడో గుట్టలల్ల స్కూల్ నిర్మించి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు తెలిపారు ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి .. అంకాపూర్ - గుత్ప గుట్ట ప్రాంతంలో ఈ యొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ప్రారంభం చేస్తాం అని చెప్పిన నిర్ణయాన్ని , వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ఆర్మూర్ పట్టణంలోని నిర్మించే విధంగా ఆర్మూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గారు కూడా ముందుకు రావాలని విద్యార్థి సంఘ నాయకులు ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ని రాజకీయం చేయకుండా చూడాలని కోరారు

# బస్టాండ్ లేక ఇబ్బందులు పట్టించుకోన్ని అదికారులు

గాయత్రి వార్తలు



మండల కేంద్రంలోని కేరమేరి మండలంలోని ప్రజలకు కనీసం బస్టాండ్ సౌకర్యం లేకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని సంవత్సరాల నుండి మండల కేంద్రంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాము కాబట్టి కనీసం కూచుందాం ఆటే కానీ కూర్చోడానికి సరైన సౌకర్యం లేక నాన్న ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు కాబట్టి వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులకు పది నిమిషాలు కూర్చోడానికి కూడా ఎక్కడ కూర్చున్నాము విద్యార్థులు తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వాలు మారిన కనీసం విద్యార్థులకు ప్రజలకు బస్టాండు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం బస్టాండ్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవం

గాయత్రి వార్తలు



రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవం నిర్వహించడం జరిగింది. పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమం లో సెక్రటరీ ఖాందేశ్ సత్యం మాట్లాడుతు కాల గర్భంలో కలిసినపోయే చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని అన్నారు నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ జర్నలిస్టులకు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సీనియర్ ఫోటో గ్రాఫర్ లు తో రాజేశ్వర్ కి, కేశవ్ నాథ్ కి, మ్యాక గంగాధర్ కి శాలువా, మెమంటో తో ఘనంగా సన్మానిచడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల రాధా కిషన్, సెక్రటరీ ఖాందేశ్ సత్యం, కోశాధికారి కోట నరేశ్, పాస్ట్ ప్రెసిడెంట్ లింగా గౌడ్, పుష్పకర్, వన్నెలదేవి రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి

గాయత్రి వార్తలు

**- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**

గత పది రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పుల్కల్ మండలం పత్తికుంట తండా నిరుపేద కుటుంబానికి చెందిన తేజావత్ సునీత ఇల్లు కుప్పకూలిపోయి సునీతకు వారి కుమారుడు కార్తీక్ కు స్వల్ప గాయాలు కావడంతో మంగళవారం నాడు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ తాండకు వెళ్లి అక్కడి స్థితిగతులను తెలుసుకొని జోగిపేట డి.ఎన్.రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీనాలీ చేసి జీవనం గడుపుతున్నటువంటి వారి ఇల్లు వర్షానికి కూలిపోవడంతో వారికి ఉండడానికి ఇల్లు లేక పోవడం గత పది సంవత్సరాల క్రితం వారి భర్త జితేందర్ మరణించడంతో భర్త లేని నిరుపేద గిరిజన మహిళ కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని వారికి ఇల్లును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు వేసిన వివిధ పంటలకు నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి వారికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు, జిల్లాలో



ఇల్లు కూలిపోయిన ప్రతి వారికి ఇళ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు వారి వెంట నాయకులు నేనావత్ రవీందర్, రమేష్ నాయక్, దేవుజా నాయక్, రంగారావ్, రాజు నాయక్, నేనావత్ నరేందర్ లు వున్నారు

# ఓని టు బాసర మధ్య రాకపోకలు నిలిపివేత

గాయత్రి వార్తలు

నిర్మల్ జిల్లా :- ఎడతెరిపి లేకుండా మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురవడంతో . ఓని టూ బాసర మధ్య రాకపోకలు నిలిచిపోయాయి బాసర గోదావరి నాది వరదతో పోటెత్తాడంతో ఓని టు బాసర వెళ్లే ప్రజలు త్రివే ఇబ్బంది పడుతున్నారు. ఓని టు బాసర్ వెళ్లే మార్గంలో వాగు ఉండడంతో బ్రిడ్జపై నుంచి వరద నీరు ప్రవహిస్తుంది . దీంతో చుట్టుపక్క గ్రామాలు ఓని. కీర్గల్ కె. కౌట. సాలాపూర్. సవర్గం . ప్రజలు బాసర రైల్వే స్టేషన్. రెవెన్యూ ఆఫీస్. బ్యాంకు . వెళ్లాలనుకున్న 15 కిలోమీటర్ల దూరం నుండి వెళ్లాల్సి వస్తుంది . చుట్టుపక్క మండల లోకేశ్వరం ప్రాంత ప్రజలు. బాసర రైల్వే స్టేషన్ కు వెళ్తారు. వాగుపై నీరు పూర్తిగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పెద్దలు తమ పిల్లలను వాగుల వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని లోతట్టిప్రాంతాలు కు వెళ్లకూడదని . మరియు చేపలు పట్టే మచ్చ దారులు . పశువుల కాపర్లు. ఎవరు వాగు నది వద్ద వెళ్లకూడదని . రెవెన్యూ శాఖ తాసిల్దార్ . పవన్ చంద్ర మరియు. బాసర ఎస్సై బి.శ్రీనివాస్ . హెచ్చరించారు



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై వినతిపత్రం అందజేత



గాయత్రి వార్తలు

నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు మంగళవారం రోజు వినతిపత్రం సమర్పించారు.

పట్టణంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అలాగే ఇందిరమ్మ పథకంలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా కోరారు. దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ విషయంపై వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి విజ్ఞప్తి



గాయత్రి వార్తలు

నిర్మల్ జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముథోల్ నియోజకవర్గంలో పత్తి, సోయా వంటి పంటలు వందలాది ఎకరాల్లో నష్టపోయాయని వివరించారు.
రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వారికి నష్టపరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాక, వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని రాకపోకలు ఇబ్బందిగా మారిన అంశాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

# భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. - టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు-.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్స్, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక



సాంకేతికతతో రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలిసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్




చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. ంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల

## కమల్, రజనీలతో

# లోకేశ్ మల్టీస్టారర్ మూవీ

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి



కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.




## థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

### నటి శృతి హాసన్ కామెంట్స్

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా



పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.




## థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.


## దరుంధర్ మూవీ షూట్‌లో ఫుడ్ పాయిజనింగ్

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు- అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిల్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు- ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

## యశ్ చిత్రంలో

# రుక్మిణి!

రుక్మిణీ వసంత్ వరుసగా భారీ సినిమాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటూ స్టార్ నాయికల లీగ్‌కు అతి చేరువైంది. ఆమె ప్రస్తుతం రిషబ్ శెట్టితో 'కాంతార: చాప్టర్ 1'లో, శివ కార్తికేయన్‌తో 'మదరాసి'లో నటించిన సంగతి తెలిసిందే. ఈ రెండూ త్వరలోనే థియేటర్లలోకి రానున్నాయి. మరోవైపు ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ చిత్రంతో పాటు మరో రెండు పెద్ద సినిమాల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తుంది. ఈ క్రమంలోనే ఇప్పుడామె ఖాతాలోకి 'టాక్సిక్' చేరినట్లు తెలుస్తోంది. 'కేజీఎఫ్' విజయాల తర్వాత హీరో యశ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. నయనతార, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో రుక్మిణి కూడా చేరినట్లు సమాచారం. ఆమె ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో అలరించనున్నట్లు తెలిసింది. అలాగే కన్నడ నటుడు బాలాజీ మనోహర్ కూడా దీంట్లో ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న రానుంది.



## సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

**- నటుడు బ్రహ్మానందం కితాబు**

ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ- పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.